...ల్ తీర్మానము :

విషయము : ఆస్థి పన్ను - నగర పంచాయతి, సత్తుపల్లి పట్టణంలో ఆస్తి పన్ను మదింపు - పన్ను రేట్లను నిర్ణయించుటకు - కౌన్సిల్ ఆమోదం - గురించి.

---00--

నగర పంచాయతి, సత్తుపల్లి పట్టణంలో ఆస్థిపన్ను మదింపు చేయవలసిందిగా ఆర్‌ఓసి నెం. 226/ 2014/యం1 తేదీ 23-09-2014 నాటి పురపాలక శాఖ కమీషనర్ మరియు డైరెక్టర్ వారి సర్క్యులర్ చదవడమయినది. నగర పంచాయితి, సత్తుపల్లి తేదీ 09-06-2005 నుండి ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 81 ప్రకారము ప్రతి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానము ద్వారా ఆస్తి పన్ను మదించవలసియున్నది. ఆస్తి పన్ను విధించుటకు నిర్ణయము ఆస్తి పన్ను రేటు నిర్ణయించవలసియున్నది.

పై విధముగా తీర్మానము చేయుటకు ముందు సదరు చట్టములోని సెక్షన& 82(2) లో కౌన్సిల్ అనుసరించవలసిన విధానము నిర్దేశించబడినది. కౌన్సిల్ వారు భవనములు మరియు భూముల మీద ఆస్థి పన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరపు అద్దె విలువ మీద ఎంత శాతము ఆస్తి పన్ను విధించుటకు సంకల్పించినారో దిగువ విధముగా ప్రతిపాదించవలసియున్నది.

| ఆస్తి పన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్తి పన్ను విధించుటకు ప్రతిపాదించబడిన శాతము | |
|---|---|---|
| | నివాస భవనములు | నివాసేతర భవనములు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 13 % | 16 % |
| నీటి పన్ను | 5 % | 6 % |
| డ్రయినేజి పన్ను | 2 % | 3 % |
| స్కావెంజింగ్ పన్ను | 1 % | 1 % |
| లైటింగ్ పన్ను | 3 % | 4 % |
| మొత్తము | 24 % | 30 % |

Scanned by CamScanner

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టు ప్రక్కల లేని ...ముల మీద (ఖాళీ స్థలముల) వాటి మూలధనములో దిగువ తెలిపిన శాతము ఆస్తి పన్ను విధించుటకు ప్రతిపాదించవలయును.

| ఆస్తి పన్ను స్వభావము | మూల ధనము విలువలో విధించబడు ఆస్థి పన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10 % |
| నీటి పన్ను | 0.04 % |
| డ్రయినేజి పన్ను | 0.02 % |
| స్కావెంజింగ్ పన్ను | 0.02 % |
| లైటింగ్ పన్ను | 0.02 % |
| మొత్తము | 0.20 % |

పైన తెలిపిన ఆస్తి పన్నులు 01-10-2015 వ తేదీ నుండి విధించుటకు ప్రతిపాధించవలయును.

( నోటు : ఒక రూపాయి ఆస్థి పన్నుకు 8 పైసలు గ్రంథాలయ సెస్సు వసూలు చేయవలయును.)

01-10-2015 వ తేదీ నుండి ఆస్థి పన్ను మధింపును పైన తెలిపిన రేట్ల ప్రకారము విధించు కౌన్సిల్ వారి ప్రతిపాదనను ఒక నోటీసు ద్వారా వార్తా పత్రికలో ప్రచురించబడిన ఒక నెల రోజుల లోపు ప్రజల నుండి అభ్యంతరములు కౌన్సిల వారి పరిశీల కొరకు కోరవలసియున్నది.

ఈ విషయమును పరిశీలించి తగు విధముగా సదరు ప్రతిపాదన పై కౌన్సిల్ వారి ఉద్దేశ్యమును తెలుపుటకు విషయం కౌన్సిల్ యందు సమర్పించనైనది.

| | | |
|---|---|---|
| మేనేజర్ | కమీషనర్, | చైర్‌పర్సన్, |
| నగర పంచాయతి, సత్తుపల్లి. | నగర పంచాయతి, సత్తుపల్లి. | నగర పంచాయతి, సత్తుపల్లి. |

కౌన్సిల్ తీర్మానము నెం.236 తేదీ 03-07-2015

"ఆమోదించనైనది."

సం॥

చైర్‌పర్సన్,

నగర పంచాయతి, సత్తుపల్లి.

" నిజప్రతి "

Scanned by CamScanner